మహబూబ్‌నగర్ మున్సిపల్ చైర్మన్‌గా ఆనంద్‌గౌడ్

మహబూబ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 12 : మహబూబ్‌నగర్ మున్సిపల్ నూతన చైర్మన్‌గా 21వ వార్డు కౌన్సిలర్ ఆనంద్‌కుమార్‌గౌడ్, వైస్ చైర్మన్‌గా 19వ వార్డు కౌన్సిలర్ మహ్మద్ షబ్బీర్ అహ్మద్ ఎన్నికయ్యారు. సోమవారం చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అధ్యక్షతన నిర్వహించారు. 49 మంది కౌన్సిలర్లు, ఎక్స్ అఫీషియో సభ్యుడిగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు. ఆనంద్‌కుమార్‌గౌడ్(కాంగ్రెస్), బీఆర్ఎస్ నుంచి 5వ వార్డు కౌన్సిలర్ వనజ బరిలో నిలువగా, ఎన్నిక ప్రక్రియలో పాల్గొన్న కౌన్సిలర్లు 33 మంది ఆనంద్‌గౌడ్‌కు మద్దతు తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థి వనజకు 14 మంది మద్దతు తెలిపారు. మెజార్టీ సభ్యులు ఆనంద్‌గౌడ్‌కు మద్దతు తెలుపడంతో చైర్మన్‌గా ప్రకటించారు. వైస్ చైర్మన్ ఎన్నికకు కాంగ్రెస్ మద్దతుతో మహ్మద్ షబ్బీర్ అహ్మద్‌ను నిలుపగా, బీఆర్ఎస్ నుంచి అనంతరెడ్డి పేరు ప్రతిపాదించారు. మెజార్టీ కౌన్సిలర్లు 30 షబ్బీర్ అహ్మద్‌కు చేతులు ఎత్తారు. బీఆర్ఎస్ అభ్యర్థి 20వ వారు కౌన్సిలర్ అనంతరెడ్డికి 14 మంది చేతులు ఎత్తారు. షబ్బీర్‌అహ్మద్‌ను వైస్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. వైస్‌చైర్మన్ కోసం 29వ వార్డు కౌన్సిలర్ మొయిన్‌అలీ, 12వ వార్డు కౌన్సిలర్ షేక్‌ఉమర్ పోటీపడ్డారు. ఎమ్మెల్యే సయోధ్య కుదిర్చారు. 12వ వార్డు కౌన్సిలర్ షేక్‌ఉమర్ వైస్ చైర్మన్ అవకాశం రాకపోవడంతో కౌన్సిల్ హాల్ నుంచి నిరాశగా వెళ్లిపోయారు. అనంతరం నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్‌తో ప్రయాణ స్వీకారం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే యెన్నం మాట్లాడుతూ అన్నివర్గాల సంక్షేమానికి పాటుపడుతామన్నారు. పట్టణాభివృద్ధి కృషి చేస్తా నని నూతన మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్ వెల్లడించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

బండారు మహోత్సవానికి ఆహ్వానం

మాజీ ఎమ్మెల్యే చిట్టెంకు ఆహ్వానపత్రిక అందజేస్తున్న కురువ కులస్తులు

మక్తల్ టౌన్, ఫిబ్రవరి 12 : కురుమ కులస్తుల ఆరాధ్య దైవమైన బీరప్ప బండారు మహోత్సవానికి హాజరుకావాలని కురుమ కులస్తుడు రంగప్ప మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డికి సోమవారం ఆహ్వాన పత్రిక అందజేశారు. బండారు ఉత్సవాల్లో భాగంగా ఈనెల 19వ తేదీన మక్తల్ పట్టణంలోని బీరప్ప ఆలయంలో నిర్వహించే మహోత్సవానికి హాజరుకావాలని కోరారు.

బాధిత కుటుంబానికి పరామర్శ..

బీఆర్ఎస్ నాయకుడు గాల్‌రెడ్డి తండ్రి మూడు రోజుల కిందట మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సోమవారం మండలంలోని గుర్లపల్లిలో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

జాతీయస్థాయి టోర్నీలో పతకాలు సాధించాలి

జాతీయస్థాయి అథ్లెటిక్స్ టోర్నీకి ఎంపికైన జిల్లా క్రీడాకారులు

మహబూబ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 12 : జాతీయస్థాయి అథ్లెటిక్స్ టోర్నీలో జిల్లా క్రీడాకారులు ప్రతిభచాటి పతకాలు సాధించాలని అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శరత్‌చంద్ర అన్నారు. గుజరాత్ రాష్ట్రంలో ఈనెల 16 నుంచి 18వ తేదీ వరకు నిర్వహించనున్న జాతీయస్థాయి అథ్లెటిక్స్‌లో టోర్నీ పాల్గొనే జిల్లా అండర్-14, 16 జట్ల క్రీడాకారులను సోమవారం స్టేడియం మైదానంలో అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, క్రీడాకారులకు బంగారు భవిష్యత్ ఉంటుందన్నారు. అనంతరం స్వర్గీయ రాజేంద్రప్రసాద్ జ్ఞాపకార్థం క్రీడాకారులు స్పోర్ట్స్ కిట్లు అందజేశారు. కార్యక్రమంలో ట్రెజరర్ ఆనంద్, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు దత్తు, రాజు, శ్రీను, ప్రసన్న, అంజనమ్మ పాల్గొన్నారు.

జిల్లా అథ్లెటిక్స్ క్రీడాకారులు

అనుకుర్‌జీవన్, చంద్రకళ, శివకుమార్, మహేశ్, పౌర్ణమి, నాగలక్ష్మి, కె.శివకుమార్, కార్తీక్, కిశోర్, బావితేజ, విశాల్.

పాఠశాల సమస్యలపై సీఎంకు లేఖలు

సీఎంకు రాసిన పోస్టు కార్డులను చూపిస్తున్న విద్యార్థులు

మరికల్, ఫిబ్రవరి 12 : మరికల్ మండలంలోని తీలేరు ప్రాథమికోన్నత పాఠశాలలో సమస్యలపై సోమవారం విద్యార్థులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పోస్టుకార్డులు రాశారు. తమ పాఠశాలలో డిజిటల్ క్లాస్ రూమ్‌లను ఏర్పాటు చేయాలని, డైనింగ్ హాల్, లైబ్రరీ ఏర్పాటు, ఉపాధ్యాయుల కొరత తీర్చాలని, సైన్స్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయాలని లేఖల్లో పేర్కొన్నారు. అలాగే గతంలో పాఠశాలను సందర్శించిన విద్యాశాఖ కార్యదర్శి దేవసేన ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేఖ రాసిపోస్ట్‌బాక్స్‌ల్లో వేశారు.

జెడ్పీ అధికారుల బదిలీ

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 12 : ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జెడ్పీ సీఈవోలతో పాటు డిప్యూటీ సీఈవో, డీఆర్‌డీవో, డీపీవోలను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జెడ్పీ సీఈవో రాఘవేందర్ రాజేంద్రనగర్ నుంచి మహబూబ్‌నగర్‌కు, యాదయ్య మహబూబ్‌నగర్ నుంచి వనపర్తి, ఎస్.గోపాల్ నారాయణపేట నుంచి నాగర్‌కర్నూల్, అలాగే జెడ్పీ డిప్యూటీ సీఈవో పి.నర్సింహులు వనపర్తి నుంచి మహబూబ్‌నగర్‌కు, డీఎస్‌వీ శర్మ మహబూబ్‌నగర్, చిన్న ఓబులేష్ సిద్దిపేట నుంచి నాగర్‌కర్నూల్, పి.నాగేంద్ర భద్రాద్రి కొత్తగూడెం నుంచి వనపర్తి, బి.రాజేశ్వరి నాగర్‌కర్నూల్ నుంచి నారాయణపేట, ముషాయిదాబేగం జోగుళాంబ గద్వాల నుంచి మహబూబ్‌నగర్, ఎస్.గోపాల్ నారాయణపేట నుంచి నాగర్‌కర్నూల్, డీపీవో బోగం శ్యాసుందర్ జోగుళాంబ గద్వాల నారాయణపేట, రామణమూర్తి మేడ్చల్ నుంచి వనపర్తి, శ్రీనివాస్‌రెడ్డి రంగారెడ్డి నుంచి జోగుళాంబ గద్వాలకు, డీఆర్‌డీవో బి.నర్సింగ్‌రావు నాగర్‌కర్నూల్ నుంచి జోగుళాంబ గద్వాల, ఉమాదేవి జోగుళాంబ గద్వాల నుంచి వనపర్తికి బదిలీ అయ్యారు.

ఎక్సైజ్ శాఖలో..

ఉమ్మడి జిల్లాలో ఎక్సైజ్ శాఖలో సూపరింటెండెంట్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. గాయత్రి సంగారెడ్డి నుంచి నాగర్‌కర్నూల్, డి.అరుణ్‌కుమార్ మల్కాజ్‌గిరి నుంచి జోగుళాంబ గద్వాల, రవీందర్‌రావు సరూర్‌నగర్ నుంచి వనపర్తి జిల్లాకు బదిలీ అయ్యారు. మహబూబ్‌నగర్‌లో విధులు నిర్వహిస్తున్న సైదులు యాదగిరి జిల్లాకు, హెచ్.దత్తురాజ్ గౌడ్ రంగారెడ్డి జిల్లాకు, ఫయీజుద్దీన్ నాగర్‌కర్నూల్ టూ మేడ్చల్‌కు బదిలీఅయ్యారు.

SHRIRAM Finance వాహనములు అమ్మబడును

S.No.	VEHICLE ID.	VEHICLE DESCRIPTION	MODEL
1.	TS08UD-8825	HYUNDAI XCENT-P	2017

పై వాహనం తేదీ: 13-02-2024 నాడు వేలం వేయబడును
అడ్రస్: శ్రీరామ్ ఆటో మాల్ యార్డ్, భూత్పూర్, మహబూబ్‌నగర్
శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్
Door No. 1-5-107/4/2, 2nd Floor, న్యూటౌన్, మహబూబ్‌నగర్
V. Megha Reddy. 9908136553 Ziauddin Mohd 9949237303

ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

- మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినాయక్

మహబూబ్‌నగర్ : ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ రవినాయక్

నారాయణపేట : సమస్యలు తెలుసుకుంటున్న ఎస్పీ యోగేశ్‌గౌతమ్

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 12 : మహబూబ్‌నగర్ కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి జిల్లా నలుమూలాల నుంచి 63 ఫిర్యాదులు వచ్చాయి. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై వచ్చిన వారితో కలెక్టర్ రవినాయక్ మాట్లాడి ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. వివిధ సమస్యలపై వచ్చి ఫిర్యాదులు అందించిన వారికి వెంటనే పరిష్కారం చూపించేలా అధికారులు చొరవ చూపాలన్నారు. ఫిర్యాదులను పెండింగ్‌లో పెడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ మోహన్‌రావు ఉన్నారు.

ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేయొద్దు

నారాయణపేట, ఫిబ్రవరి 12 : ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చేయకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని నారాయణపేట కలెక్టర్ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో బాధితుల నుంచి ఆర్జీలను స్వీకరించి వారి సమస్యలు తెలుసుకున్నారు. అదేవిధంగా పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాఫిర్యాదుల విభాగానికి 6 ఫిర్యాదులు వచ్చినట్లు ఎస్పీ యోగేశ్‌గౌతమ్ తెలిపారు.

'చలో నల్లగొండ' సభను విజయవంతం చేద్దాం

రాజాపూర్, ఫిబ్రవరి 12 : తెలంగాణ నీటి హక్కుల సాధన కోసం, కాంగ్రెస్ పార్టీ చేతగానితనాన్ని ఎండగట్టేందుకూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన మంగళవారం నల్లగొండలో నిర్వహించనున్న బహిరంగ సభకు తరలిరావాలని పార్టీ యూత్ వింగ్ మండలాధ్యక్షుడు వెంకటేశ్ సోమవారం ప్రకటనలో కోరారు. మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పిలుపు మేరకు ఉదయం 9గంటలకు రాజాపూర్ మండల కేంద్రం నుంచి తరలిరావాలని పేర్కొన్నారు.

ఎంపీడీవోకు సన్మానం

ఊట్కూర్, ఫిబ్రవరి 12 : గద్వాల జిల్లాకు బదిలీపై వెళ్తున్న ఎంపీడీవో రమేశ్‌కుమార్‌ను సోమవారం ఎంపీపీ ఎల్కోటి లక్ష్మి, కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ నారాయణరెడ్డి, రాజు ఉన్నారు.

రేపటి నుంచి గట్టు తిమ్మప్పస్వామి బ్రహ్మోత్సవాలు

మక్తల్ : తిమ్మప్పస్వామి మూలవిరాట్

మక్తల్, ఫిబ్రవరి 12 : మండలంలోని మహద్వార్‌లో భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న గట్టు తిమ్మప్పస్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 14 నుంచి నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త సురేందర్ సోమవారం తెలిపారు. బుధవారం ఉదయం 9గంటలకు గ్రామ పుర వీధుల గుండా కొండపైకి స్వామివారిని పల్లకీలో ఊరేగింపుగా తీసుకెళ్తారన్నారు. 15న పంచామృతాభిషేకం, ప్రభోత్సవం, 16న లక్ష్మీవేంకటేశ్వర స్వామి కల్యాణం, రథోత్సవం, 17న పాల ఉట్లు తదితర ధార్మిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీరు, విద్యుత్ తదితర వసతి కల్పించామన్నారు. అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు ఉత్సవ కమిటీ చైర్మన్ రాజేశ్వర్‌రావు, ఆలయ నిర్వాహకులు తెలిపారు.

దేవరకద్రలో..

దేవరకద్ర, ఫిబ్రవరి 12 : మండల కేంద్రంలోని లక్ష్మీచెన్నకేశవ స్వామి దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 15వ తేదీ నుంచి ప్రారంభంకానున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఉత్సవాల మొదటి రోజు ఈనెల 15న స్వామివారి సన్నిధిలో పుణ్యాహవచనంతో ఉత్సవాలు ప్రారంభిస్తారు. 16న మూల మూర్తికి విశేషపర పంచామృతాభిషేకం, స్వామివారి కల్యాణమహోత్సవాన్ని నిర్వహిస్తూ తదితర పూజ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆలయ సిబ్బంది కృష్ణచారి, శ్రీనివాచారి, సంజీవచారి, ప్రాణేశ్‌చారి తెలిపారు.

హెచ్ఎంకు నేషనల్ అవార్డు

నేషనల్ అవార్డు అందుకుంటున్న హెచ్ఎం సురేందర్

కృష్ణ, ఫిబ్రవరి 12 : మండలంలోని కున్సీ పాఠశాలలో హెచ్ఎంగా విధులు నిర్వహిస్తున్న సురేందర్ ఈనెల 11వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతిలో నిర్వహించిన సౌత్ ఇండియా బహుజన రైటర్స్ 7వ నేషనల్ కాన్ఫరెన్స్‌లో నేషనల్ అవార్డు పొందారు. బహుజక సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు రాధకృష్ణ, జాతీయ ప్రధాన కార్యదర్శి సుబ్రమణ్యంచే నేషనల్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

బిట్‌బ్యాంక్‌తో విద్యార్థులకు ఉపయోగం

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 12 : సబ్జెక్టు ఫోరం ప్రతినిధులు రూపొందించిన బిట్ బ్యాంక్ విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని కలెక్టర్ రవినాయక్ అన్నారు. సోమవారం డీఈవో రవీందర్ ఆధ్వర్యంలో సబ్జెక్టు ఫోరం ప్రతినిధులు రూపొందించిన బిట్ బ్యాంక్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సబ్జెక్టు ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో సీఎంవో బాలుయాదవ్, ఏఎంవో శ్రీనివాస్ ఉన్నారు.

కేంద్ర విధానాలను ప్రతిఘటించాలి

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 12 : కార్మికులకు, రైతులకు నష్టం కలిగించేలా కేంద్రం అవలంభిస్తున్న విధానాలను తిప్పికొట్టాలని ఇప్టూ రాష్ట్ర కార్యదర్శి సూర్యం, సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్రామిరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన జిల్లా సదస్సులో వారు మాట్లాడారు. కార్మికులకు కనీస వేతనం అమలు చేయకుండా శ్రమ దోపిడికి గురి చేస్తున్నారని మండిపడ్డారు. 44 కార్మిక చట్టాలను మార్చేసి యజమానులకు అనుకూలంగా తీసుకొచ్చిన 4 కార్మిక కోడ్‌లను రద్దు చేయాలన్నారు. ఈనెల 16న దేశ వ్యాప్త సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. సదస్సులో ప్రజాపంథా జిల్లా కార్యదర్శి రాము, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రాం, ప్రజాపంథా నాయకుడు కాశీనాథ్, ఇప్టూ జిల్లా కార్యదర్శి నర్సింహ, ఆశాకార్యకర్తల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాల మణి, సౌభాగ్య పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలను అమలు చేయడం చేతగాకే ఆరోపణలు

విలేకరులతో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్

- మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్‌గౌడ్

భూత్పూర్, ఫిబ్రవరి 12 : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడం చేతకాకే ప్రతిపక్ష పార్టీపై ఆరోపణలు చేస్తున్నారని మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ అన్నారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడం ప్రభుత్వ కనీస బాధ్యత అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీలను నెరవేర్చడం చేతకాకే బీఆర్ఎస్ పార్టీపై రోజుకో ఆరోపణ చేస్తున్నట్లు పేర్కొన్నారు. కృష్ణానది జలాల విషయంలో బీఆర్ఎస్‌పై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల ఢిల్లీకి వెళ్లి ప్రధానమంత్రితో రహస్యంగా కలిసి కేఎంబీఆర్‌ను ఆంధ్రప్రదేశ్‌కు అప్పగించేందుకు కుట్ర చేస్తున్నారు. కేఆర్ఎంబీ విషయంలో బీఆర్ఎస్ తీవ్ర అందోళనలను చేస్తామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. మేడిగడ్డ విషయంపై మాట్లాడడం తగదు, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కట్టిన నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఎడమ కాలువ ఎన్ని సార్లు కూలి పోలేదు. ఇది రేవంత్‌రెడ్డికి కన్పించలేదా అని ప్రశ్నించారు. నల్లగొండలో సీఎం కేసీఆర్ బహిరంగ సభను నిర్వహిస్తున్నందుకు కాంగ్రెస్ పార్టీలో వణుకు పుట్టిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి దమ్ముంటే ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలుచేసి ప్రజలకు సేవ చేయాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచులు సత్తూర్ నారాయణగౌడ్, ఆంజనేయులు, శ్రీనినాయక్, బీఆర్ఎస్ నాయకులు సత్యనారాయణ, అశోక్‌గౌడ్, సురేశ్, రాకేశ్, అహ్మద్, కుర్మయ్యగౌడ్, ప్రేమ్‌కుమార్, భీమస్వామి పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

పాలమూరు, ఫిబ్రవరి 12 : జిల్లా కేంద్రంలోని పిల్లలమర్రి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి హైజీనిక్ కిట్లను పంపిణీ చేశారు. విద్యార్థులు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పీయూ అధ్యాపకుడికి డాక్టరేట్

పాలమూరు, ఫిబ్రవరి 12 : పీయూ పరిధిలోని కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో దశాబ్దకాలం అధ్యాపకుడిగా సేవలందించిన ఆంజనేయులు సోమవారం ఉత్తమ డాక్టరేట్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా పీయూ ఉపకులపతి లక్ష్మీకాంత్ రాథోడ్ అభినందించారు.

విద్యార్థులకు క్రీడలు అవసరం

మరికల్, ఫిబ్రవరి 12 : విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ఎంతో అవసరమని మహబూబ్‌నగర్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు శాంతికుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో నారాయణపేట జిల్లా సబ్ జునియర్ కబడ్డీ పోటీలకు ఎంపికలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టుదల, క్రమశిక్షణ అలవర్చుకుంటే ఏదైనా సాధ్యమన్నారు. కార్యక్రమంలో పేట కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి తిరుపతిరెడ్డి, మండలాధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, మాజీ సర్పంచులు గోవర్ధన్, తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ గోపాల్, పీఈటీలు ఉన్నారు.

పశువులను రక్షించుకోవాలి

ఊట్కూర్, ఫిబ్రవరి 12 : పాడి రైతులు పశువులను సీజనల్ వ్యాధుల బారిన పడకుండా రక్షించుకోవాలని పశు సంవర్ధక శాఖ అధికారి అశోక్ అన్నారు. సోమవారం మండలంలోని నిడుగుర్తిలో 200 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశామన్నారు.

మన్యంకొండ హుండీ లెక్కింపు

పాలమూరు, ఫిబ్రవరి 12 : మహబూబ్‌నగర్ మన్యంకొండ లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయ హుండీ లెక్కింపు సోమవారం ఆలయ ధర్మకర్త ఆధ్వర్యంలో నిర్వహించారు. రూ.35,26,986ల ఆదాయం వచ్చిందని ధర్మకర్త మధుసూదన్‌కుమార్ తెలిపారు.

జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక

నవాబ్‌పేట, ఫిబ్రవరి 12 : మండలంలోని యన్మన్‌గండ్ల ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి వి.శివకుమార్ అండర్-14 విభాగంలో జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు జీహెచ్ఎం వనజ, పీఈటీ గాయిత్రి తెలిపారు. ఈనెల 16 నుంచి 18వ తేదీ వరకు గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో నిర్వహించే 19వ జాతీయస్థాయి పోటీల్లో శివకుమార్ తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తాడని తెలిపారు. జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థి శివకుమార్‌ను ఉపాధ్యాయులు అభినందించారు.

ఉపాధ్యాయుల గైర్హాజరుపై సీరియస్

నవాబ్‌పేట, ఫిబ్రవరి 12 : మండలంలోని కాకర్లపహాడ్, రుద్రారం ప్రాథమికోన్నత పాఠశాలలను ఎంఈవో రాజునాయక్ తనిఖీ చేశారు. ప్రార్థనకు గైర్హాజరైన ఉపాధ్యాయులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పనితీరు మార్చుకోకపోతే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఘనంగా దేవ యజ్ఞం

ఊట్కూర్, ఫిబ్రవరి 12 : ఆర్యసమాజ్ వ్యవస్థాకులు మహర్షి స్వామి దయానంద సరస్వతి జయంతిని సోమవారం స్థానిక ఆర్య సమాజ్ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో దేవ యజ్ఞం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యసమాజ్ ప్రధాన్ కనకప్ప ఆర్య, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే అభివృద్ధి

మహబూబ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 12 : మహబూబ్‌నగర్ పట్టణాభివృద్ధికి కేసీఆర్ సర్కారులో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఎంతో కృషి చేశారని మాజీ మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు అన్నారు. సోమవారం మున్సిపాలిటీ ఆవరణలో బీఆర్ఎస్ కౌన్సిలర్లతో కలిసి విలేకరులతో మాట్లాడారు. 70ఏండ్లలో జరగని అభివృద్ధి పదేండ్లలో చేపట్టినట్లు తెలిపారు. విశాలమైన రోడ్లు, చౌరస్తాల విస్తరణ చేపట్టామన్నారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్లకు శుభాకాంక్షలు తెలిపారు. సమావేశంలో కౌన్సిలర్లు పాల్గొన్నారు.

భక్త మార్కండేయ మహర్షి జయంతి

నారాయణపేటలో డోలారోహణంలో పాల్గొన్న పద్మశాలీ కులస్తులు

మరికల్/ధన్వాడ, ఫిబ్రవరి 12 : పరమశివుడి భక్తుడు భక్త మార్కండేయ జయంతిని సోమవారం మండల కేంద్రంలోని మార్కండేయ స్వామి ఆలయంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామికి పంచామృతాభిషేకం చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. అలాగే ధన్వాడ మండలకేంద్రంలో పద్మశాలీ, యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం మార్కండేయ ఆలయంలో స్వామివారి జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, కృష్ణయ్య, కార్తీక్, రాజు, భాను, తిరుపతయ్య, మాజీ వైస్ ఎంపీపీ ఉదయభాను, నాయకులు పాల్గొన్నారు.

కనులపండువగా డోలారోహణం

నారాయణపేట, ఫిబ్రవరి 12 : మార్కండేయస్వామి జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని భక్త మార్కండేయస్వామి ఆలయంలో సోమవారం పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో డోలారోహణం నిర్వహించారు. అంతకుముందు స్వామి వారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం, మహాబిల్వార్చన, మహామంగళహారతి, తీర్థప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం పట్టణాధ్యక్షుడు రఘునాథ్, గౌరవాధ్యక్షుడు నర్సప్ప, కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు వెంకట్రాములు, కోశాధికారి నర్సింహులు, గౌరవ సలహాదారులు లక్ష్మీనారాయణ, కిష్టప్ప, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ధ్వజారోహణం

జడ్చర్ల, ఫిబ్రవరి 12 : మండలంలోని గంగాపూర్ లక్ష్మీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం వేదపండితులు ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పల్లకీలో ధ్వజపతాకమును గ్రామ ప్రధాన వీధుల్లో ఊరేగింపు చేపట్టారు. రాత్రి హనుమత్ వాహనసేవ నిర్వహించారు. మంగళవారం తిరుకల్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో దీప్తిరెడ్డి తెలిపారు.

దుస్తుల పంపిణీ

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 12 : క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ చాటి జిల్లాకు మెడల్స్, పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కలెక్టర్ శ్రీహర్ష కోరారు. గుజరాత్ రాష్ట్రంలో జరిగే 19వ జాతీయ స్థాయి అంతర్ జిల్లాల జూనియర్ అథ్లెటిక్స్ మీట్‌కు ఎంపికైన క్రీడాకారులకు సోమవారం దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్, డీఈవో అబ్దుల్‌ఘని, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ నర్సింహులు, అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ, ఖోఖో ఇండియా అథ్లెటిక్స్ కోచ్ హారికాదేవి, భరత్, పుట్‌బాల్ కోచ్ శ్రీలత, పీఈటీ పాల్గొన్నారు.

పతకాలు సాధించడం అభినందనీయం

మహబూబ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 12 : అంతర్జాతీయ కరాటే టోర్నీలో విద్యార్థులు పతకాలు సాధించడం అభినందనీయమని డ్రాగన్